క్లుప్తంగా

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



బీఆర్ఎస్‌కు మద్దతుగా తీర్మానపత్రం అందజేస్తున్న నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బైండ్ల కుల సంఘం, మండల ఈవెంట్ అసోసియేషన్, కమ్మర్లపల్లి యాదవ సంఘం సభ్యులు బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు కృషికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సర్పంచ్ ఉమేష్ చంద్ర, ఎంపీటీసీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

దుబ్బాక: దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ భవాని శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థికశాస్త్రంలో అధ్యాపకురాలుగా పని చేసి పదోన్నతి పొంది దుబ్బాకకు ప్రిన్సిపాల్‌గా బదిలీ అయ్యారు. ఈమేరకు కళాశాల అధ్యాపకులు ఆమెను సన్మానించారు.

గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

హుస్నాబాద్: పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయని.. అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు ఎలా అర్హులు అవుతారని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలోని ఐఓసీ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామసభలు నిర్వహించకుండా గృహలక్ష్మి, డబుల్ బెడ్రూం ఇళ్ల ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడిపె మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

దౌల్తాబాద్(దుబ్బాక): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పడాల రాములు ఆధ్వర్యంలో మండల పరిధిలోని లింగాయిపల్లి తండాకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, నాయకులు మద్దెల స్వామి, దశరథరెడ్డి, మల్లారెడ్డి, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

బంద్‌కు సహకరించండి

కొమురవెల్లి(సిద్దిపేట): చేర్యాల డివిజన్ సాధన కోసం ఈనెల 11న తలపెట్టిన చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల సంపూర్ణ బంద్‌కు ప్రజలు సహకరించాలని జేఏజీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో జేఏసీ అధ్యక్షుడు రాములుచారితో కలిసి బంద్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అందె అశోక్, తడక లింగం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండలంలోని జాలపల్లిలో రూ. 33 లక్షల అభివృద్ధి పనులను జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డితో కలిసి సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ శుక్రవారం భూమి పూజ చేశారు. గ్రామంలో సీసీ రోడ్డు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి అంగన్‌వాడీ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెట్కూరి కల్యాణి, ఉపసర్పంచ్ రాగుల సంపత్, పీఏసీఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకిని కరీంనగర్ జిల్లాలో కలపాలి

బెజ్జంకి(సిద్దిపేట): ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా సిద్దిపేట జిల్లాలో కలిపిన బెజ్జంకి మండలాన్ని పూర్వపు కరీంనగర్‌లో కలిపేలా మేనిఫెస్టోలో పొందుపరచాలని కోరుతూ టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్‌బాబుకు శుక్రవారం మండల కాంగ్రెస్, పోరాట సమితి నాయకులు మానాల రవి, వెంకటేశ్వర్‌రావు వినతిపత్రం అందజేశారు. మరి కొన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉందని.. వాటిని ప్రజల అభీష్టం మేరకు మార్పిడి చేయడానికి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరుస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



శ్రీధర్‌బాబుకు వివరిస్తున్న నాయకులు

పట్టణాల అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్: పట్టణాల అభివృద్ధికి సర్కారు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో రూ. 25 లక్షలతో నిర్మించిన పార్కును ప్రారంభించారు. అలాగే రూ. 20 లక్షలతో నిర్మించనున్న ఆరోగ్య ఉప కేంద్రానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో అగ్నిమాపక శాశ్వత కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరగా అభివృద్ధి చెందుతున్న హుస్నాబాద్ పట్టణానికి జాతీయస్థాయిలో అవార్డు వచ్చిందని కొనియాడారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని తెలిపారు. శాశ్వత అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించుకొని 18 మంది సిబ్బందిని మంజూరు చేసుకున్నామని వివరించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఎల్ఐసీ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో డీఎఫ్ఓ కరీం, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిని, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, కోమటి స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

కోహెడలో రూ. 2.26 కోట్ల పనులు

కోహెడ(హుస్నాబాద్): అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. మండలంలో సుమారు 2.26 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం కోహెడలో సర్పంచ్ పేర్యాల నవ్య సొంత నిధులతో నిర్మించిన ప్రయాణికుల ప్రాంగణం వద్ద ఆర్టీసీ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. గ్రామ మహిళలకు జీపీ కార్యాలయంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, సర్పంచ్ నవ్య, ఎంపీడీఓ మధుసుదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ పట్టణంలో పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్ తదితరులు

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

కోహెడరూరల్(హుస్నాబాద్): కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడుల్లో వసతులు కల్పిస్తూ విద్యార్థుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శుక్ర వారం మండలంలోని బస్వాపూర్ ఉన్నత పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు.



ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు అల్పాహారం తినిపిస్తున్న విద్యార్థులు

అల్పాహారం అద్భుతం

ఎమ్మెల్సీ యాదవరెడ్డి

మర్కూక్(గజ్వేల్): విద్యార్థుల్లో ఆకలి బాధలు లేకుండా చేసి ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరిచే విధంగా సకల సదుపాయాలు కల్పించింది సీఎం కేసీఆర్ మాత్రమేనని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం మర్కూక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్పాహారం పథకాన్ని ప్రారంభించి వంట కార్మికులను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంఈఓ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్ భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వంట కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

సీఎం కేసీఆర్‌ది జనరంజక పాలన

వర్గల్(గజ్వేల్): సీఎం కేసీఆర్ జనరంజక పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వర్గల్ మండలం శాకారం, నాచారం, తున్కిఖాల్సా, సీతారాంపల్లిలో గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులతో గ్రామాలు ప్రగతి సాధించాయని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ లతా రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ బాలూయాదవ్, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేశ్, జాలిగామ వెంకటేష్‌గౌడ్, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, శ్యామల, కటికె సంధ్యజాని, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు నాగరాజు, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శాకారంలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

రెవెన్యూ డివిజన్ ఉద్యమం తీవ్రతరం

దుబ్బాకటౌన్: దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని జేఏసీ అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలో కరపత్రాల పంపిణీతో పాటు బస్టాండ్‌లో మాజీ సర్పంచ్ స్వర్గీయ శ్రీరాం వెంకన్న విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఎన్నికలలోపే డివిజన్ ఏర్పాటు చేసేలా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా ప్రకటించకపోతే ఈ ప్రాంత ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్, రాజేందర్, సంతోష్, యాదగిరి, కృష్ణ, విష్ణు, చంద్రశేఖర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న జేఏసీ నాయకులు

బతుకమ్మ చీరల పంపిణీ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/సిద్దిపేటరూరల్/ హుస్నాబాద్‌రూరల్/ అక్కన్నపేట/కొమురవెల్లి(సిద్దిపేట), మద్దూరు: జిల్లావ్యాప్తంగా బతుకమ్మ చీరల పంపిణీ కొనసాగుతోంది. సిద్దిపేట ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల చీరలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలు సంతోషంగా పండుగలు నిర్వహించుకునే విధంగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్), రాములపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు బత్తిని సాయిలు, మధు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అక్కన్నపేట మండలం రామవరం, నందారం, పోతారం(జే), ధర్మారం గ్రామాల్లో ఎంపీపీ మాలోతు లక్ష్మి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. కొమురవెల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీని ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. దూల్మిట్ట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ దీపిక వేణుగోపాల్‌రెడ్డి చీరలను పంపిణీ చేశారు. నారాయణరావుపేట, సిద్దిపేటరూరల్ మండలాల పరిధిలోని రాఘవాపూర్, తోర్నాల, మాచాపూర్, మాటిండ్ల, లక్ష్మిదేవిపల్లి గ్రామాల్లో ఎంపీపీ శ్రీదేవి చందర్‌రావు, జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్ చీరలను పంపిణీ చేశారు.



అక్కన్నపేట: చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మాలోతు లక్ష్మి

అర్హులందరికీ 'గృహలక్ష్మి'

జగదేవ్‌పూర్(గజ్వేల్): అర్హులైన పేదలకు గృహలక్ష్మి అందుతుందని.. ఎవరూ ఆందోళన చెందొద్దని జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట, ఇటిక్యాల గ్రామాల్లో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. అనంతరం జెడ్పీ నిధులతో కొత్తపేట, అంతాయిగూడలో సోలార్ లైట్లను ప్రారంభించారు. అలాగే పలు గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌లు చంద్రశేఖర్, నరేష్, సత్యం, వెంకట్రామిరెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ కవిత, కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇటిక్యాలలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తున్న నాయకులు

మా సమస్యలు పరిష్కరించండి

దుబ్బాక: ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు శారద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుబ్బాకలో ఆశావర్కర్లు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకోగా బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశావర్కర్లకు వెంటనే రూ.18 వేల వేతనం అందించి పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆపేదిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు

పరిశుభ్రతే లక్ష్యంగా..

హుస్నాబాద్: పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 6, 8వ వార్డుల్లో మురికి కాలువల్లో దోమల మందు పిచికారీ చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను రోడ్డుపై వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నిఖిత, పీహెచ్ఎన్ సౌందర్య, సబ్ యూనిట్ అధికారి సాంబయ్య, సూపర్‌వైజర్లు కనకయ్య, ఎల్లగొండమ్మ తదితరులు పాల్గొన్నారు.



మురికి కాలువల్లో దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

కార్మిక గర్జనకు తరలిరండి

మద్దూరు(హుస్నాబాద్): భవన నిర్మాణ, హమాలీ కార్మికుల సమస్యల సాధన కోసం ఈనెల 8న జనగామ పట్టణంలో నిర్వహించే కార్మిక గర్జన బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం దూల్మిట్ట మండల కేంద్రంతో పాటు లింగాపూర్ గ్రామాల్లో కార్మికులు ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు రాజశేఖర్, అనిల్, రాజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

హుస్నాబాద్: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ బెన్ షాలోమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఓటరు అవగాహనపై హుస్నాబాద్ నుంచి సిద్దిపేట వరకు సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. అంతకుముందు పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో యువ ఓటర్లతో సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీఓ బెన్ షాలోమ్

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు

నంగునూరు(సిద్దిపేట): ఉచిత కుట్టు శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుందని ఎంపీపీ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి రేణుక అన్నారు. గట్లమల్యాలలో నిర్వహిస్తున్న రెండో విడత కుట్టు శిక్షణ ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు సహకారంతో గట్లమల్యాల, పాలమాకుల, నర్మేట గ్రామాల్లో శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు రమేశ్, వేణుగోపాల్, దేవేందర్‌రెడ్డి, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలి



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

దుబ్బాక: గ్రూప్–1 ప్రిలిమ్స్ రెండోసారి రద్దు కావడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బీరకాయల వివేక్ మండిపడ్డారు. ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎంతో మంది నిరుద్యోగులు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రభాస్, అజయ్, ప్రసాద్, అభిరామ్, సాయి, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు, హెల్మెట్లు

దుబ్బాక: నియోజకవర్గంలో యువకుల క్షేమమే ధ్యేయంగా ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉచిత లైసెన్స్‌తో పాటు హెల్మెట్లను పంపిణీ చేస్తున్నారని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 14 వేల మంది వాహనదారులు దరఖాస్తు చేసుకోగా 9,643 మందికి లెర్నింగ్ లైసెన్స్‌లు, 4 వేల మందికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాల్వ నరేష్, జగన్ గౌడ్, శివ, రాంప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శేఖర్‌గౌడ్

సంక్షిప్త వార్తలు

◆ **బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా షాదుల్లా**

చేర్యాల(సిద్దిపేట): బీజేపీ చేర్యాల పట్టణ అధ్యక్షుడిగా సయ్యద్ షాదుల్లాను నియమిస్తున్నట్లు మున్సిపాలిటీ ప్రవాసి ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి తెలిపారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించిన తనకు అధ్యక్షత బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందని షాదుల్లా పేర్కొన్నారు. ఈసందర్భంగా సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ **బీఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక**

తొగుట(దుబ్బాక): మండలంలోని తుక్కాపూర్ బీఆర్ఎస్ బూత్ కమిటీని పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిక్కుడు శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

◆ **ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరును ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండీ ఆరీఫ్, పీఏసీఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

◆ **కమ్యూనిటీ భవనానికి భూమి పూజ**

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని కిష్టంపేటలో రూ. 5 లక్షలతో నిర్మంచ తలపెట్టిన మున్నూరు కాపు కమ్యూనిటీ భవనానికి సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్ శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

◆ **మోటార్ వాహన చట్టాన్ని సవరించాలి**

సిద్దిపేటరూరల్: రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా 2019లో తెచ్చిన మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఏఓకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

◆ **నూతన కమిటీ**

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల పట్టణ గౌడ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. స్థానిక ఎల్లమ్మ ఆలయంలో జరిగిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా గుడాల శ్రీనివాస్‌గౌడ్, అధ్యక్షుడిగా ఆకుల నరేష్‌గౌడ్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండేళ్లు కొనసాగనుంది.

◆ **యువత క్రీడల్లో రాణించి సత్తా చాటాలి**

గజ్వేల్‌రూరల్: యువత క్రీడల్లో రాణించి సత్తా చాటాలని గజ్వేల్ మండలం బయ్యారం సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన స్పోర్ట్స్ కిట్‌లను శుక్రవారం క్రీడాకారులకు అందజేశారు. అదే విధంగా గజ్వేల్ పట్టణంలోని బాలుర, బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల్లోని క్రీడాకారులకు మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, కమిషనర్ విద్యాధర్, వైస్‌చైర్మన్ జకియొద్దీన్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు.

◆ **సీసీ రోడ్డు పనులకు శ్రీకారం**

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని మర్రిముచ్చాలలో రూ. 10 లక్షల నిధులతో సీసీరోడ్డు, బతుకమ్మ కుంటకు మెట్ల నిర్మాణ పనులు సర్పంచ్ బోడుగాం పద్మ, ఎంపీపీ తలారి కీర్తనతో కలసి శుక్రవారం ప్రారంభించారు.

◆ **గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం**

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో రూ.13 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి సర్పంచ్ ముక్క కనుకయ్యతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఉపసర్పంచ్ జెల్లా స్వరూప శ్రీనివాస్, డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజు, పాల్గొన్నారు.

◆ **'ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి'**

సిద్దిపేటకమాన్: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 8న నిర్వహించే ముదిరాజుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు.

◆ **నూతన నియామకం**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని మేదినీపూర్‌కు చెందిన దాసరి స్వామి బీజేవైఎం మండల అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. ఈమేరకు బీజేపీ మండల అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి శుక్రవారం నియామకపత్రం అందజేశారు.

◆ **డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేయాలి**

హుస్నాబాద్: పట్టణంలో ఇల్లు లేని పేదలకు సొంతింటి కలను నెరవేర్చాలని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ అయిలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు నిర్మాణాలు పూర్తి చేసి ఇవ్వలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకుడు జానకి రాంరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

◆ **గండిని పూడ్చాలి**

కొండపాక(గజ్వేల్): మండంలోని వెలికట్ట గ్రామ శివారులోని చెరువుకు గండి పడి నీరు వృథాగా పోతుందని సీపీఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య తెలిపారు. శుక్రవారం చెరువును సందర్శించి మాట్లాడారు. రెండు రోజులుగా నీరు వృథాగా పోతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో కనకయ్య, బెల్ల మల్లయ్య, యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.